ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
మంచిర్యాల
జిల్లా వార్తలు
3
మంగళవారం 5 మార్చి 2024



ఉచిత యోగా శిక్షణ

ఏసీసీ, మార్చి 4: మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉచిత యోగా శిక్షణను ప్రారంభిస్తున్నట్లు స్నేహ ఫౌండేషన్, మైత్రి యోగా సెంటర్ నిర్వాహకులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం నుంచి ఈ నెల 31 వరకు ఉచిత యోగాను అందించనున్నట్లు ఫౌండేషన్ డైరెక్టర్ చిదానందకుమారి, యోగా సెంటర్ ఇన్‌స్ట్రక్టర్ చైతన్యలు తెలిపారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఎంఎం హైపర్ మార్కెట్ ఎదురుగా ఈ శిక్షణను అందించనున్నట్లు తెలిపారు.

పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి



అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

మంచిర్యాల కలెక్టరేట్, మార్చి 4: పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని సోమవారం అదనపు కలెక్టర్ రాహుల్‌కు ఎస్ఎఫ్ఐ నాయకులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి మాట్లాడుతూ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యాలయాల్లోని సమస్యలను పరిష్కరించాలని, అనుమతులు లేకుండా, నిబంధనలు పాటించకుండా నిర్వహిస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు. నాయకులు సానియా, అభినవ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి: స్కాలర్‌షిప్‌లు, ఫీజురియింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దీపక్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థులు, విద్యారంగ సమస్యలను పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ యువ వికాసం ప్రతి విద్యార్థికి రూ.5 లక్షల విద్యాభరోసా కార్డు, మండలానికి ఇంటర్నేషనల్ స్కూల్ అని ప్రకటించి అమలు చేయడం లేదన్నారు.

కొమురయ్య ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం

శ్రీరాంపూర్, మార్చి 4: సీపీఐ నాయకుడు, సింగాపూర్ మాజీ ఉప సర్పంచ్ తాళ్లపెల్లి కొమురయ్య ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కలవేన శంకర్ పేర్కొన్నారు. కొమురయ్య 15వ వర్ధంతిని ప్రగతి స్టేడియం చౌరస్తాలో సోమవారం నిర్వహించారు. ముందుగా కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ, ప్రజా సంఘాల బలోపేతం, ఈ ప్రాంత అభివృద్ధికి, కార్మికుల సమస్యల పరిష్కారానికి ఆయన ఎంతో కృషి చేశారన్నారు. కొమురయ్య ఆశయ సాధనకు సీపీఐ ఆధ్వర్యంలో కృషి చేస్తామని చెప్పారు. సీపీఐ మండల కార్యదర్శి జోగుల మల్లయ్య, ప్రధాన కార్యదర్శి లింగం రవి, నాయకులు రామడుగు లక్ష్మణ్, దాసు, చంద్రశేఖర్, నగేష్, రవీందర్, ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి ముష్కె సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి బాజీసైదా, సంగం సదానందం, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి



మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్వతి సత్యనారాయణ

దండేపల్లి, మార్చి 4: పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పీఆర్టీయూ తెలంగాణ కృషి చేస్తుందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పర్వతి సత్యనారాయణ అన్నారు. సోమవారం మండలంలో సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సీపీఎస్ రద్దు, డీఏ విడుదల, పెండింగ్ బిల్లుల కోసం సంఘం కృషి చేస్తుందన్నారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఎస్ రవికాంత్‌రావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంగర్స్ రాజేశ్వర్‌రావు, జిల్లా ప్రధానకార్యదర్శి సూరినేని గంగాధర్, జిల్లా ఉపాధ్యక్షుడు బోయిని శ్రీనివాస్, జీ, రామ్మోహన్‌రావు, మండల అధ్యక్షకార్యదర్శులు ఇప్ప రవి, పానుగంటి లక్ష్మణ్, పాల్గొన్నారు.

పల్స్‌పోలియో వంద శాతం పూర్తి

కోటపల్లి, మార్చి 4: మండలంలో వంద శాతం పల్స్ పోలియో పూర్తయినట్లు వైద్యాధికారి సత్యనారాయణ తెలిపారు. ఆదివారం పోలింగ్ కేంద్రాల్లో చిన్నారులకు చుక్కలు వేయగా సోమవారం ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేశారు. మండలంలోని 3019 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసి లక్ష్యం పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. గోదావరి, ప్రాణహిత తీర ప్రాంతాల్లో వలసలుగా ఉన్న జాలర్ల కుటుంబాల వద్దకు వైద్య సిబ్బంది వెళ్లి అక్కడి చిన్నారులకు పోలియో చుక్కలువేశారు. సూపర్‌వైజర్ జ్యోతి, హెల్త్ అసిస్టెంట్ సుధాకరగౌడ్ పాల్గొన్నారు.

మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు దేవయ్య

నస్పూర్, మార్చి 4: రాష్ట్రంలో మున్నూరు కాపు కులస్తుల జనాభా అధికంగా ఉందని, కాపుల సంక్షేమానికి ప్రభుత్వం మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య కోరారు. నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో బీసీ జనాభాలో 26 శాతం మున్నూరు కాపులున్నారని, 60 లక్షల మంది వ్యవసాయంపై ఆధారపడ్డారన్నారు. రాజకీయంగా, ఆర్థికంగా ఎదగడానికి కాపులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాల న్నారు. సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ రాజారాం, యూత్ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజీవ్, మున్నూరు కాపు సంఘం డెవలప్‌మెంట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఎడ్ల రవి, నాయకులు మహేందర్, సురేష్, గొంగళ్ల శంకర్, సతీష్, రవి పాల్గొన్నారు.

ప్రధాని సభకు తరలిన బీజేపీ శ్రేణులు



మోదీ సభకు వెళ్తున్న బీజేపీ నాయకులు

దండేపల్లి,మార్చి 4: ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ప్రధాని మోదీ బహిరంగ సభకు సోమవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ ఆధ్వర్యంలో మండల నాయకులు తరలివెళ్లారు. ప్రత్యేక వాహనంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ భారీ బహిరంగ సభకు తరలివెళ్లినట్లు పార్టీ మండల అధ్యక్షుడు గోపతి రాజయ్య తెలిపారు.

ఏసీసీ: ప్రధాని నరేంద్రమోదీ ఆదిలాబాద్‌లో నిర్వహించిన బహిరంగ సభకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు సోమవారం భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. సభల్లో పాల్గొనేందుకు నాయకులు వెళ్తున్న బస్సులను రఘునాథ్ జెండా ఊపి ప్రారంభించారు.

పాఠశాలల్లో మాక్ పోలింగ్

భీమారం, మార్చి 4 : జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో సోమవారం మాక్ పోలింగ్ నిర్వహించారు. పలువురు విద్యార్థులు ఎన్నికల అధికారులుగా వ్యవహరించగా విద్యార్థులు ఓట్లు వేశారు. ప్రధానోపాధ్యాయుడు విక్రమ్‌కుమార్ మాట్లాడుతూ రానున్న లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా అవగాహన కోసం మాక్ పోలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. ఉపాధ్యాయులు రవీందర్,సునీత, తదితరులు పాల్గొన్నారు.

కాసిపేట: కాసిపేట జిల్లా పరిషత్ పాఠశాలలో సోమవారం విద్యార్థులకు మాక్ పోలింగ్ నిర్వహించారు. విద్యార్థులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రధానోపాధ్యాయుడు సాంబమూర్తి మాట్లాడుతూ ఓటు హక్కు విలువను వివరించేందుకు మాక్ పోలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. ఉపాధ్యాయులు లక్ష్మీసుధారాణి, లలిత, రవికుమార్, వేణు, సికిందర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.



జిల్లాలో ఉపాధ్యాయ పోస్టులు ఖరారు

- దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం
- వివరాలను ప్రకటించిన జిల్లా విద్యాశాఖ
- గతంలో దరఖాస్తు చేసిన వారు చేయనవసరం లేదు
- ఎక్కువ పోస్టులకు దరఖాస్తు చేసే అభ్యర్థులు వేర్వేరుగా చేయాలి
- ఏప్రిల్ 2 వరకు దరఖాస్తు గడువు

ఏసీసీ, మార్చి 4 : డిస్ట్రిక్ సెలక్షన్ కమిటీ ద్వారా టీచర్ ఉద్యోగాల భర్తీకి దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైంది. గతనెల 29న జారీ చేసిన నోటిఫికేషన్‌లో ప్రకటించిన ఖాళీలకు అనుగుణంగా సోమవారం జిల్లాకు సంబంధించి సబ్జెక్టుల వారీగా ఖాళీల వివరాలు, రిజర్వేషన్, రోస్టర్ పాయింట్లను విద్యాశాఖ ప్రకటించింది. దీంతో అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకునేందుకు సిద్ధమయ్యారు. జిల్లాలో మొత్తం 288 పోస్టులు ఉన్నాయి.

ఖాళీల వివరాలు ఇలా...

స్కూల్ అసిస్టెంట్, బయోలాజికల్ సైన్స్ తెలుగు మీడియం ప్రభుత్వ పాఠశాలల్లో ఓసీ 1, లోకల్ బాడీ పాఠశాలల్లో ఓసీ 5, ఎస్సీ 2, ఎస్టీ 1, బీసీ ఏ 1, బీసీ బీ 1, వీహెచ్ 1, ఈడబ్ల్యూఎస్ 1, ఎక్స్ సర్వీస్ మెన్ 1 పోస్టులు. బయోలాజికల్ సైన్స్ ఉర్దూ మీడియం లోకల్ బాడీ పాఠశాలల్లో వీహెచ్ 1 పోస్టు ఉంది.

- స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ లోకల్ బాడీ పాఠశాలల్లో ఓసీ 3, ఎస్సీ 1, బీసీ ఏ 1, మొత్తం 5 పోస్టులున్నాయి. స్కూల్‌అసిస్టెంట్ హిందీ ప్రభుత్వ పాఠశాలల్లో ఓసీ 1, లోకల్ బాడీ పాఠశాలల్లో ఓసీ 3, ఎస్సీ 1, బీసీ ఏ1 పోస్టులు ఉన్నాయి.
- స్కూల్ అసిస్టెంట్ మ్యాథమేటిక్స్ తెలుగు మీడియం ప్రభుత్వ పాఠశాలల్లో ఓసీ 1, లోకల్ బాడీ పాఠశాలల్లో ఓసీ 3, ఎస్సీ 2, ఎస్టీ 1, బీసీ ఏ 1 , బీసీ బీ 1, వీహెచ్ 1, ఈ డబ్ల్యూఎస్ 1 పోస్టులున్నాయి. .
- స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సూన్స్ తెలుగు మీడియం ప్రభుత్వ పాఠశాలల్లో ఓసీ 1, స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్స్ సైన్స్ ఉర్దూ మీడియం లోకల్ బాడీ పాఠశాలల్లో బీసీ ఏ 1, స్కూల్ అసిస్టెంట్ సోషల్ స్టడీస్ తెలుగు ప్రభుత్వ పాఠశాలల్లో ఓసీ 1, లోకల్ బాడీ పాఠశాలల్లో ఓసీ 7, ఎస్సీ 4,ఎస్టీ 2, బీసీ ఏ 2, బీసీ బీ 2, బీసీ సీ 1, బీసీ డీ 1, బీసీ ఈ 1, వీహెచ్ 1, ఈడబ్ల్యూఎస్ 2, ఎక్స్‌సర్వీస్‌మెన్ 1 ఉన్నాయి.
- స్కూల్ అసిస్టెంట్ సోషల్ స్టడీస్ ఉర్దూ మీడియం లోకల్ బాడీ పాఠశాలల్లో ఎస్సీ 1 ,స్కూల్ అసిస్టెంట్ తెలుగు లోకల్ బాడీ పాఠశాలల్లో ఓసీ 3, ఎస్సీ 1, బీసీ ఏ 1 పోస్టులు ఉన్నాయి.
- స్కూల్ అసిస్టెంట్ స్పెషల్ ఎడ్యుకేషన్ తెలుగు లోకల్ బాడీ పాఠశాలల్లో ఓసీలకు 3 పోస్టులు, ఎస్సీ 1, బీసీ ఏ 1 పోస్టులు ఉన్నాయి.
- ఎస్‌జీటీ తెలుగు ప్రభుత్వ పాఠశాలల్లో ఓసీ 4, ఎస్సీ 2, ఎస్టీ 1, బీసీ ఏ 1, బీసీ బీ 1, వీహెచ్ 1, ఈడబ్ల్యూఎస్ 1 పోస్టులున్నాయి. ఎస్‌జీటీ తెలుగు లోకల్ బాడీ పాఠశాలల్లో ఓసీ 43, ఎస్సీ 23, ఎస్టీ 15, బీసీ ఏ 11, బీసీ బీ 14, బీసీ సీ 2, బీసీ డీ 10, బీసీ ఈ 6 , వీహెచ్ 2, హెచ్‌ఐ 4, ఓహెచ్ 1,ఎంఆర్ 1,ఈడబ్ల్యూఎస్ 15, స్పోర్ట్స్ కోటా 3, ఎక్స్‌సర్వీస్ మెన్ 4, మొత్తం 154 పోస్టులున్నాయి.
- ఎస్‌జీటీ ఉర్దూ ప్రభుత్వ పాఠశాలల్లో ఓసీ 1, ఎస్సీ 1, వీహెచ్ 1 పోస్టులు ఉన్నాయి.
- ఎస్‌జీటీ ఉర్దూ లోకల్ బాడీ పాఠశాలల్లో ఓసీ 3, ఎస్సీ 2, ఎస్టీ 1, బీసీ ఏ 1, వీహెచ్ 1 పోస్టులు ఉన్నాయి.
- ఎస్‌జీటీ స్పెషల్ ఎడ్యుకేషన్ తెలుగు ప్రభుత్వ పాఠశాలల్లో ఎస్సీ 1, ఎస్‌జీటీ స్పెషల్ ఎడ్యుకేషన్ తెలుగు లోకల్ బాడీ పాఠశాలల్లో ఓసీ 5, ఎస్సీ 3, ఎస్టీ 2, బీసీ ఏ1 , బీసీ బీ 1, బీసీ సీ 1, వీహెచ్ 1, ఈడబ్ల్యూఎస్ 1,ఎక్స్ సర్వీస్ మెన్ 1 పోస్టులు ఉన్నాయి.
- లాంగ్వేజ్ పండిత్ హిందీ ప్రభుత్వ పాఠశాలల్లో ఓసీ 1 పోస్టు ఉంది. లోకల్ బాడీ పాఠశాలల్లో ఓసీ 3, ఎస్సీ 1,బీసీ ఏ 1 పోస్టులు ఉన్నాయి.
- లాంగ్వేజ్ పండిత్ తెలుగు ప్రభుత్వ పాఠశాలల్లో ఓసీ 1 పోస్టు ఉంది. లోకల్ బాడీ పాఠశాలల్లో ఓసీ 3, ఎస్సీ 2, బీసీ ఏ 1, వీహెచ్ 1 పోస్టులు ఉన్నాయి.
- లాంగ్వేజ్ పండిత్ ఉర్దూ లోకల్ బాడీ పాఠశాలల్లో ఓసీ 1,ఎస్సీ 1 పోస్టులుఉన్నాయి.
- పీఈటీ తెలుగు ప్రభుత్వ పాఠశలల్లో ఓసీ 1 పోస్టు , లోకల్ బాడీ పాఠశాలల్లో ఓసీ 1 పోస్టు ఉంది.
- పీఈటీ ఉర్దూ లోకల్ బాడీ పాఠశాలల్లో ఓసీ 1 పోస్టు ఉంది.

నిబంధనలు ఇవే...

ఒకటి కంటే ఎక్కువ పోస్టులకు దరఖాస్తులు చేసుకునే వారు వేరు వేరుగా దరఖాస్తులు చేసుకోవాలి. ఒక్కో పోస్టుకు దరఖాస్తు రుసుం రూ. 1000 చెల్లించాల్సి ఉంటుంది. జనరల్ అభ్యర్థులకు 1-7-2023 నాటికి 18 నుంచి 46 ఏండ్ల మధ్య వయస్సు కలిగి ఉండాలి. ఎక్స్‌సర్వీస్‌మెన్‌కు 3 ఏండ్లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్, ప్రభుత్వ ఉద్యోగులకు 5 ఏండ్లు, పీహెచ్‌సీలకు 10 ఏండ్ల సడలింపు ఉంటుంది. అభ్యర్థి రాష్ట్రంలోని 11 పరీక్ష కేంద్రాల్లో ఏ కేంద్రాన్ని అయినా ఎంచుకోవచ్చు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సంబంధించి ఆదిలాబాద్‌లో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. కంప్యూటర్ బేస్డ్ రిక్రూట్‌మెంట్ పద్ధతిలో ఆన్‌లైన్‌లో పరీక్ష నిర్వహిస్తారు. పరీక్ష తేదీలను తర్వాత ప్రకటించనున్నారు. 95 శాతం పోస్టులను స్థానికులకు రిజర్వు చేశారు. గతంలో దరఖాస్తు చేసిన వారు మళ్లీ చేయనవసరం లేదు.

టెట్‌కు వెయిటేజీ

20 మార్కులకు టెట్ వెయిటేజీ, రాత పరీక్ష 80 మార్కులకు నిర్వహిస్తారు. ఒక ప్రశ్నకు అర మార్కు వంతున 160 ప్రశ్నలు ఉంటాయి. టెట్, రాత పరీక్ష మార్కులు కలిపి వంద మార్కులకు మెరిట్ జాబితా రూపొందించి కలెక్టర్ చైర్మన్‌గా వ్యవహరించే డిస్ట్రిక్ సెలక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నియామకాలు చేపడతారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం ఎస్‌జీటీ పోస్టులకు డీఎడ్ చేసిన అభ్యర్థులు అర్హులు. బీఈడీ, డీఈడీ రెండు చేసిన వారు రెండు రకాల పోస్టులకు దరఖాస్తులు చేసుకోవచ్చు. స్పెషల్ ఎడ్యుకేషన్ పోస్టులకు బీఈడీ, డీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ కోర్సు పూర్తి చేసిన వారు అర్హులు.

చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినచర్యలు



హాజీపూర్ పోలీస్‌స్టేషన్‌లో రికార్డులను పరిశీలిస్తున్న సీపీ, మంచిర్యాలలో ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న సీపీ

హాజీపూర్, మార్చి 4: చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రామగుండం సీపీ శ్రీనివాసులు సూచించారు. సోమ వారం పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ పెండింగ్ కేసులను త్వరగా పరిష్క రించాలని, ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించా లని, దొంగతనాల నియంత్రణకు కృషి చేయాల న్నారు, డీసీపీ అశోక్‌కుమార్, ఏసీపీ ప్రకాష్, మం చిర్యాల రూరల్ సీఐ అశోక్, ఎస్ఐ గోపతి సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

దండేపల్లి: గంజాయి, గుడుంబా, రేషన్ బియ్యం అక్రమ రవాణాపై నిఘా ఉంటుందని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే పీడీ యాక్ట్ అమలు చేస్తామని సీపీ శ్రీనివాస్ హెచ్చరించారు. పోలీస్‌స్టేషన్‌ను డీసీపీ అశోక్‌కుమార్‌తో కలిసి తనిఖీ చేపట్టారు. అనంతరం విలేకరుల సమావేశంలో సీపీ మాట్లాడుతూ పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉండి శాంతిభద్రత పరిరక్షణకు పాటుపడాలన్నారు. పోలీస్‌స్టేషన్ పరిసర ప్రాంతాలను సందర్శించి కేసుల నమోదుపై ఆరా తీశారు. పోలీస్ స్టేషన్ వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవరిస్తూ కేసుకు సంబంధించిన వివరాలను తెలుసుకొని పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఏసీపీ ఆర్.ప్రతాప్, లక్సెట్టిపేట సీఐ అల్లం నరేందర్, ఏఎస్సై శ్యాముల్ పాల్ ఉన్నారు.

నస్పూర్: ఇంటర్మీడియంట్, పదో తరగతి పరీక్షలు పటిష్టమైన బందోబస్తు మధ్య జరుగుతాయని రామగుండం సీపీ శ్రీనివాసులు అన్నారు. సీసీసీ నస్పూర్ పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు. రిసెప్షన్, లాకప్, గదులను, రికార్డులు, స్టేషన్ పరిధిలో జరుగుతున్న కేసుల వివరాలను తెలుసుకున్నారు. సీపీ మాట్లాడుతూ పరీక్షలు మొదలైన సమయం నుంచి జవాబు పత్రాలు స్టేషన్‌కు చేరే వరకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడితే విద్యార్థితోపాటు అందుకు సహకరించిన వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని సీపీ తెలిపారు. పరీక్ష కేంద్రాలకు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకువెళ్ళవద్దన్నారు. మంచిర్యాల రూరల్ సీఐ అశోక్‌కుమార్, నస్పూర్ ఎస్సై రవి కుమార్ పాల్గొన్నారు.

జన్నారం: పోలీసులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సీపీ శ్రీనివాసులు పేర్కొన్నారు. జన్నారం పోలీస్‌స్టేషన్ పరిసరాలను, సిబ్బంది వివరాలను తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ పెట్రోలింగ్ పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. పీడీఎస్ బియ్యం, గంజాయి, గుడుంబా అక్రమంగా రవాణా కాకుండా ప్రత్యేక నిఘా ఉంచాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. లక్సెట్టిపేట సీఐ నరేందర్, ఎస్ఐలు నరేష్‌కుమార్, చంద్రకుమార్, సతీష్ పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన సీపీ

ఏసీసీ: జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తాలో ఉన్న అల్ఫోర్స్ జూనియర్ కళాశాలలోని ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని రామగుండం సీపీ శ్రీనివాస్ సోమ వారం సందర్శించారు. ఆయన మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు చేపట్టాలన్నారు. 144 సెక్షన్ అమలులో ఉన్నందున గుంపులుగా ఉండవద్దన్నారు. పూర్తిగా తనిఖీ చేసిన తర్వాతనే కేంద్రంలోకి అనుమతించాలని సిబ్బందికి సూచించారు. పోలీస్‌స్టేషన్‌లో నుంచి ప్రశ్నపత్రాలను తీసుకువెళ్లడం, పరీక్షల అనంతరం జవాబు పత్రాలను పోలీస్‌స్టేషన్‌లకు చేర్చేవరకు ఎస్కార్టు వెంట ఉంటుందన్నారు. డీసీపీ అశోక్‌కుమార్, ఏసీపీ ప్రకాష్, పట్టణ ఇన్‌స్పెక్టర్ రవీందర్ తదితరులు ఉన్నారు.

జిల్లా భూసేకరణ ఆర్‌అండ్‌ఆర్ ప్రత్యేక ఉప పాలనాధికారిగా చంద్రకళ



కలెక్టర్‌కు మొక్కను అందజేస్తున్న చంద్రకళ

మంచిర్యాల కలెక్టరేట్, మార్చి 4 : జిల్లా భూసేకరణ ఆర్‌అండ్‌ఆర్ ప్రత్యేక ఉప పాలనాధికారిగా చంద్రకళ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ బదావత్ సంతోష్‌ను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అధికారుల సమన్వయంతో కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. గద్వాల్ ఆర్డీవోగా పనిచేస్తున్న చంద్రకళ పదోన్నతిపై జిల్లా భూసేకరణ ఆర్‌అండ్‌ఆర్ ఉప పాలనాధికారిగా బాధ్యతలు చేపట్టారు.

విదేశాల్లో ఉద్యోగావకాశాలు

మంచిర్యాల కలెక్టరేట్, మార్చి 4: తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్, ప్రభుత్వ కార్మిక, ఉపాధి, శిక్షణ కర్మాగారాల శాఖ కింద రిజిష్టర్ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీ ద్వారా ఇజ్రాయిల్‌లో నిర్మాణ కార్మికులు, జర్మనీలో నర్సులుగా పనిచేయడానికి అర్హత కలిగిన వారికి శిక్షణ, నియామకం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి కౌశిక్ వెంకటరమణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇజ్రాయెల్‌లో షట్టరింగ్, కార్పెంటర్లు, సిరామిక్ టైలింగ్, ప్లాస్టిరింగ్, ఐరన్ బెండింగ్ పనులు చేయడానికి అవకాశం ఉందని, నెలకు రూ. 1.20 లక్షల నుంచి రూ. 1.38 వేల జీతం ఉంటుందన్నారు. పదో తరగతి ఉత్తీర్ణులై, 3 సంవత్సరాల అనుభవం 45 సంవత్సరాలలోపు వయస్సు ఉండాలన్నారు. జర్మనీలో నర్సింగ్ ఉద్యోగాల కోసం 1 నుంచి 3 సంవత్సరాల అనుభవం, 21 నుంచి 45 సంవత్సరాల వయస్సు గల బీఎస్సీ నర్సింగ్, జీఎన్ఎం అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. నెలకు రూ. 2 లక్షల నుంచి రూ. 2.50 లక్షల వేతనం ఉంటుందన్నారు. ఈ నెల 7లోగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాల ఆవరణలో నిర్వహించనున్న డ్రైవ్‌ను వినియోగించుకోవాలన్నారు. వివరాలకు 9985483931, 9849639539లో సంప్రదించాలన్నారు.

బోర్‌వెల్‌ల ఏర్పాటు

జైపూర్, మార్చి 4: మండలంలోని శివ్వారంలో సోమవారం ఎమ్మెల్యే నిధులు రూ.4 లక్షలతో రెండు బోర్‌వెల్‌లను వేశామని కాంగ్రెస్ పార్టీ నాయకుడు విశ్వంభర్‌రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్య లేకుండా బోర్‌వెల్‌లను వేశామన్నారు. నీటి సమస్య పరిష్కారానికి కృషి చేసిన చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి



ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్ బదావత్ సంతోష్

మంచిర్యాల కలెక్టరేట్, మార్చి 4: ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతీ దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బదావత్ సంతోష్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ రాహుల్, బెల్లంపల్లి, మంచిర్యాల ఆర్డీవోలు హరికృష్ణ, రాములుతో కలిసి అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు దరఖాస్తులు అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో 91 దరఖాస్తులు వచ్చాయని, వీటిపై సమగ్ర విచారణ జరిపి పరిష్కారం దిశగా సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకొంటామన్నారు.

నస్పూర్: నస్పూర్ మున్సిపాలిటీలో నిర్వహించిన ప్రజాపాలన అభయహస్తం దరఖాస్తుల స్వీకరణలో 57 దరఖాస్తులు వచ్చాయి. గతంలో నిర్వహించిన కార్యక్రమంలో ఇవ్వలేకపోయిన వారు ప్రస్తుతం ఇవ్వవచ్చని చైర్మన్ సుర్మిళ్ళ వేణు, కమిషనర్ చిట్యాల సతీష్‌లు తెలిపారు. దరఖాస్తులు ఇచ్చి రశీదు పొందవచ్చని సూచించారు.

మందమర్రిరూరల్: ఆదిల్‌పేట నుంచి రసూల్‌పల్లి వరకు రోడ్డు వెడల్పు చేయాలని వెంకటాపూర్ గ్రామానికి చెందిన వంజరి వెంకటేష్ కలెక్టర్ బదావత్ సంతోష్‌కు వినతిపత్రం అందించారు. రోడ్డంతా కంకర తేలి గుంతలు పడి ఉం దని, ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారన్నారు. కొత్త రోడ్డును వేయడంతో పాటు రోడ్డును వెడల్పు చేయాలని విన్నవించారు.

తాండూర్: తాండూర్ గ్రామపంచాయతీలో జరిగిన నిధుల దుర్వినియోగంపై విచారణ చేయాలని కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసి నట్లు మాజీ వార్డు సభ్యుడు కేశెట్టి తిరుపతి తెలిపారు. గతంలో అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించడం లేదని తెలిపారు. నిధుల దుర్వినియోగానికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు.

భీమారం: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాథోడ్ రాధ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రజావాణిలో సమస్యలపై దరఖాస్తులు అందజేస్తే వాటిని పరిశీ లించి పరిష్కరిస్తామన్నారు. అధికారులు రాకేశ్ శర్మ, త్రయంబకేశ్వర్, సతీష్‌రెడ్డి పాల్గొన్నారు.

ధ్రువపత్రాలు పొందిన ఉద్యమకారులు

జన్నారం, మార్చి 4: తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో పాల్గొని కేసుల పాలైన ఉద్యమకారులు జైలు అధికారుల నుంచి ధ్రువీకరణ పత్రాలను పొందారు. తపాలపూర్ గ్రామానికి చెందిన ఉద్యమకారుడు కమ్మల విజయ్‌ధర్మ మాట్లాడుతూ రాష్ట్ర సాధనలో ఉద్యమకారులను గుర్తించి ఉపాధి, ఉద్యోగాలు చూపిస్తామని పేర్కొన్నందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. కంది రవి, సతీష్, దాసరి రమేష్ పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలి

కాసిపేట, మార్చి 4 : ప్రశాంత వాతావరణంలో ఇంటర్ పరీక్షలు నిర్వహించాలని సీఐ శశిధర్ అన్నారు. సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. పరీక్షల్లో మాస్ కాపీయింగ్ జరగకుండా సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్ఐ గంగారం ఉన్నారు.

యువత వ్యసనాలకు దూరంగా ఉండాలి



బాడీబిల్డింగ్ పోటీల్లో మాట్లాడుతున్న సీఐ అఫ్జలొద్దీన్

బెల్లంపల్లి, మార్చి 4: యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ దేహదారుఢ్యాన్ని పెంచుకోవాలని తాళ్లగురిజాల సీఐ అఫ్జలొద్దీన్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి అన్నారు. ఆదివారం రాత్రి ఎఎంసీ క్రీడా మైదానంలో స్కై జిమ్ యాజమాన్యం నిర్వహించిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బాడీబిల్డింగ్ పోటీలను ప్రారంభించి మాట్లాడారు. వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని, ప్రతీ ఒక్కరు వ్యాయామంపై దృష్టి సారించాలన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి బాడీ బిల్డర్‌లు పాల్గొన్నారు. పోటీల్లో మిస్టర్ బెల్లంపల్లిగా గుండ లక్ష్మణ్, మిస్టర్ ఐరన్‌మ్యాన్‌గా మంచిర్యాలకు చెందిన అన్వర్ గెలుపొందారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఎస్ఐలు నరేష్, ఉదయ్‌కిరణ్, మాజీ మిస్టర్ ఇండియా రాజు, జిల్లా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ కార్యదర్శి రాకేష్, మిస్టర్ కోలిండియా బాడీ బిల్డర్లు నాగేమల్లేశ్వర్‌రావు, సురేష్, స్కై జిమ్ నిర్వాహకులు సదానందం, చంద్రశేఖర్, పాల్గొన్నారు.

విద్యార్థిని వేధిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

ఏసీసీ, మార్చి 4: మంచిర్యాల పట్టణంలోని జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఓ విద్యార్థినిని వేధిస్తున్న వ్యక్తిపై సోమవారం కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ జగదీష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం పాఠశాల ఎదురుగా టీస్టాల్ నిర్వహిస్తున్న ముస్తాఫా పది రోజులుగా విద్యార్థిని సెల్‌ఫోన్ నెంబర్ ఇవ్వమని వేధిస్తున్నాడన్నారు విద్యార్థిని తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

హాజీపూర్, మార్చి 4: మండలంలోని రాపెల్లి గ్రామంలో సోమవారం అనె సత్తయ్య అనే వ్యక్తి ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్‌ఐ గోపతి సురేష్ తెలిపారు. ఎస్‌ఐ మాట్లాడుతూ సత్తయ్య ఇంట్లో పీడీఎస్ బియ్యం నిల్వ ఉందనే సమాచారం మేరకు సోదాలు చేయగా 10 క్వింటాళ్ల బియ్యం లభించిందన్నారు. బియ్యా న్ని సీజ్ చేసి సత్తయ్యపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

బస్టాండ్ వైన్‌షాప్‌లో దొంగతనం

శ్రీరాంపూర్, మార్చి 4: శ్రీరాంపూర్‌లోని బస్టాండ్‌లో ఉన్న హరిహర వైన్‌షాప్‌లో ఆదివారం రాత్రి దొంగతనం జరిగింది. ఎస్‌ఐ సంతోష్ తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం రాత్రి ఒంటి గంట సమయంలో దుండ గుడు షాపు పైనున్న రేకులు పగులగొట్టి లోనికి ప్రవేశించాడు. సుమారు రూ.30 వేల నగదు, రూ.5 వేల విలువైన మద్యాన్ని దొంగిలించాడు. బాధి తుడి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ వివరించారు.

గల్ఫ్ అసోసియేషన్ గ్రామ కమిటీ

జన్నారం, మార్చి 4: మురిమడుగు గల్ఫ్ అసోసి యేషన్ కార్యవర్గాన్ని సోమవారం వ్యవస్థాపకుడు పందిరి రాజు ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్య క్షుడిగా అమరకొండ మల్లేష్ కురుమ, ఉపాధ్యక్షులుగా పూడూరి సతీష్, సిరికొండ వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా గొట్ల తిరుపతి యాదవ్, ఉప కార్యదర్శులుగా రాజు, శేఖర్, మహేష్, కోశాధికా రిగా లచ్చన్న, ఉప కోశాధికారులుగా జగన్, రాజ లింగు, ప్రచార కార్యదర్శిగా సత్తన్న, క్యాషియర్‌గా లాలయ్య, డైరెక్టర్లుగా శ్రీనివాస్, లక్ష్మణ్, శంకర్, సత్తన్న, రాజేందర్, లచ్చన్న, తిరుపతి, రాజం, నర్సింగ్, ఓదెలు, కొండయ్య, పోశన్నలను ఎన్నుకున్నారు.

మహాశివరాత్రి శుభాకాంక్షలతో
ఈనెల 8న బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
లక్ష్మీకళ - మూసాపేట్ | ASIAN తారకరామ - కాచిగూడ
అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి | కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్
భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి | అలంకార్(ప్రతాప్) - లంగర్‌హౌస్
సాయిరంగ ఎ/సి - మియాపూర్ | ASIAN ముకుంద్ - మేడ్చల్
వైజయంతి ఎ/సి - నాచారం | SV సినీప్లెక్స్ ఎ/సి - పటాన్‌చెరు
ఇంద్రనాగేంద్ర - కర్నన్‌ఘాట్ | శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ | BR హైటెక్ - మాదాపూర్
రామకృష్ణ 70ఎంఎం ఎ/సి - ఆబిడ్స్ | విజేత 70 ఎ/సి - బోరబండ
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ | సూపర్ 70 ఎ/సి - బాలాపూర్
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ | సంతోష్ 70 ఎ/సి - ఇబ్రహీంపట్నం
తాక్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ | సాయిపూజా 70 ఎ/సి - సూరారం
సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం | శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల | స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
SVC శివశక్తి 70 ఎ/సి - కాప్రా | శ్రీరమణ 70ఎంఎం - అంబర్‌పేట
శ్రీదేవి 70 - చిలకలగూడ | శ్రీకృష్ణ 70ఎంఎం - ఆలియాబాద్
శ్రీ సాయిరాం 70 - మల్కాజిగిరి | శివరంజని 70ఎంఎం - ఇస్నాపూర్
జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం | లక్ష్మీ కమల 70 ఎ/సి - అల్వాల్
మహాలక్ష్మి 70 - కొత్తపేట | గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
SVC లక్ష్మీ 70 ఎ/సి - కర్నన్‌ఘాట్
GLOBAL CINEMAS LLP

SUPER HIT నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.30,6.00,9.30
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
అర్జున్ ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30 | మిరాజ్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15 | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.30,6.00
తాక్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00 | సంతోష్ 70ఎంఎం - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00

మహాశివరాత్రి శుభాకాంక్షలతో
ఈనెల 8న బ్రహ్మాండమైన విడుదల



ఎస్‌2 - వరంగల్ | దీప్తా - నిజామాబాద్ | శ్రీదేవి - హన్మకొండ | శ్రీనివాస - కరీంనగర్
SUCHIN CINEMAS 9030161717

మహాశివరాత్రి శుభాకాంక్షలతో
ఈనెల 8న బ్రహ్మాండమైన విడుదల



B M CREATIONS RELEASE

మహాశివరాత్రి శుభాకాంక్షలతో
ఈనెల 8న బ్రహ్మాండమైన విడుదల




అల్ల 70ఎంఎం ఎ/సి - సంగీతనగర్ | శ్రీనివాస టాకీస్ - నర్సాపూర్
SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

మహాశివరాత్రి శుభాకాంక్షలతో
ఈనెల 8న బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

మహాశివరాత్రి శుభాకాంక్షలతో
ఈనెల 8న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
మల్లికార్జున 70ఎంఎం - కూకట్‌పల్లి | మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్

మహాశివరాత్రి శుభాకాంక్షలతో
ఈనెల 9న బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ

SUPER HIT నేడే చూడండి



సంధ్య 70 ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
మల్లికార్జున 70 - కూకట్‌పల్లి | తాక్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ | శ్రీ సాయిరాం 70 - మల్కాజిగిరి | అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ | సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం | జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం | BR హైటెక్ - మాదాపూర్
రామకృష్ణ 35ఎంఎం ఎ/సి - ఆబిడ్స్ | రంగ 70ఎంఎం - జీడిమెట్ల | వర్తక 70 ఎ/సి - అల్వాల్ | సూపర్ 70 ఎ/సి - బాలాపూర్
కుమార్ 70ఎంఎం ఎ/సి - కాచిగూడ | గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ | వైజయంతి 70 ఎ/సి - నాచారం | లక్ష్మి 70 ఎంఎం - శంషాబాద్
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ | శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ | సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్ | ముకుంద్ 70 - మేడ్చల్
మహేశ్వరి 70 - మహేశ్వరం
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

అర్చక, ఉద్యోగులకు హెల్త్ ఇన్సూరెన్స్

» అర్చక వెల్ఫేర్ బోర్డు తీర్మానం

హైదరాబాద్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): అర్చక, ఉద్యోగులకు ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించేందుకు అర్చక వెల్ఫేర్ బోర్డు తీర్మానం చేసింది. బోర్డు ఛైర్మన్ నవీన్ మిట్టల్, దేవాదాయశాఖ కమిషనర్ అనిల్ కుమార్, విశ్రాంత హైకోర్టు జడ్జి వామన్‌రావు ఇతర అధికారులు సచివాలయంలో సోమవారం సమావేశమై పలు కీలక అంశాలపై చర్చించారు. అర్చక, ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలు ఈ సమావేశంలో కొలిక్కి వచ్చాయి. ప్రధానంగా, దేవాదాయశాఖ పరిధిలో విధులు నిర్వహిస్తూ గ్రాంట్ ఇన్ ఎయిడ్ పద్దులో వేతనాలు పొందుతున్న అర్చక, ఉద్యోగులకు హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలని తీర్మానం చేశారు. అయితే, ఒకేసారి అందరికి కాకుండా దశల వారిగా అమలు చేయాలనే నిర్ణయానికి వచ్చారు. మొదటి విడతలో రూ.50 వేలలోపు వేతనం ఉన్నవారికి, అనంతరం పలు దఫాల్లో మిగతా వారికి హెల్త్ ఇన్సురెన్స్ కల్పించనున్నారు. ఇందుకోసం అన్ని జిల్లాల నుంచి అర్చక, ఉద్యోగుల సమాచార సేకరణ ప్రక్రియ తక్షణం ప్రారంభించాలని దేవాదాయశాఖ అధికారుల్ని కోరారు.

బీఆర్ఎస్‌కు భవిష్యత్తు లేదు: కిషన్ రెడ్డి

ఆదిలాబాద్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి అసలు భవిష్యత్తే లేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన విజయ సంకల్ప సభలో ఆయన మాట్లాడారు. ఆదిలాబాద్ అంటేనే ఆదివాసీల గడ్డాగా పేరుందని, ఈ ప్రాంతంలో కొమురంభీం, రాంజీ గోండు స్ఫూర్తిగా ఎన్నో పోరాటాలు జరిగాయని గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. దేశ ప్రజల ఆశీస్సులతో మూడోసారి నరేంద్ర మోదీ ప్రధాని కావడం ఖాయమన్నారు. అనేక హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు కూడా భవిష్యత్ లేదని ఆయన అన్నారు.

గతేడాది యాసంగి సీఎంఆర్ గడువు పెంపు

» మే 15 తేదీ వరకు అవకాశం కల్పించిన కేంద్రం

హైదరాబాద్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): గతేడాది(2022- 23) యాసంగి సీజన్‌కు సంబంధించిన కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) డెలివరీ గడువును రానున్న మే నెల 15 తేదీ వరకు పెంచుతూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. సీఎంఆర్ గడువు పెంచాలని గత ఫిబ్రవరి నెల 23 తేదీన రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి రాసిన లేఖను పరిగణనలోకి తీసుకొని ఈ ఉత్తర్వులు ఇచ్చింది. బియ్యం రీసైక్లింగ్ చేయకుండా చర్యలు తీసుకోవాలని, మిల్లుల వారీగా లిఖితపూర్వకంగా షెడ్యూలు తీసుకొని, ఎఫ్‌సీఐకి డెలివరీ చేలా చర్యలు తీసుకోవాలని సూచించింది. ఎఫ్‌సీఐ క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని, డెలివరీ సమయంలో బియ్యాన్ని పరీక్షించి తీసుకోవాలని కూడా ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ ఉత్తర్వుల ఆధారంగా రాష్ట్ర పౌరసరఫరాలశాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్.. వివిధ జిల్లాల మేనేజర్లు, డీఎస్‌వోలకు సోమవారం సర్క్యులర్ జారీచేశారు. యాసంగి సీజన్‌కు సంబంధించిన ధాన్యంలో ఇటీవల టెండర్లు పిలిచిన 35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మినహాయించి.. మిల్లింగ్ ప్రక్రియ చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.15,2.30,6.00,9.30
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND



శాంతి 70ఎంఎం - నారాయణగూడ 11.00,6.00
DM UNIVERSAL STUDIOS THRO 9030161717



సప్తగిరి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

5-6 నెలల తర్వాత..

ఈ సర్కారుండదు

(మొదటి పేజీ తరువాయి)

నియోజకవర్గాలకు చెందిన బీఆర్ఎస్ ముఖ్య నేతలతో ఆయన సమావేశమయ్యారు. పార్టీ నేతలతో పలు అంశాలపై చర్చించారు. సిటింగ్ ఎంపీలు నామా నాగేశ్వరరావుకు ఖమ్మం, మహబూబాబాద్‌లో మాలోతు కవితకు మరోసారి పోటీకి అవకాశం ఇవ్వాలని ఈ భేటీలో ఏకగ్రీవంగా తీర్మానించారు. అదేవిధంగా ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల ఎన్నికల ఇన్‌చార్జులుగా పల్లా రాజేశ్వర్ రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, బండి పార్థసారథిరెడ్డిని నిర్ణయించారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. కొద్దిరోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని, వారిపై ఉండే వ్యతిరేకతను బీఆర్ఎస్‌కు అనుకూలంగా మార్చుకుని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేద్దామని పార్టీ శ్రేణులతో అన్నారు. బీఆర్ఎస్‌ను వీడుతున్న వారివల్ల పార్టీకి ఎటువంటి నష్టం ఉండబోదని.. అలాంటి పరిణామాలను చూసి ఆందోళన చెందాల్సిన పని లేదన్నారు. 12న కరీంనగర్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించిన అనంతరం.. ఖమ్మంలోనూ బహిరంగ సభ చేపడతామని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పార్టీ ఓడిపోయినా.. అధైర్యపడాల్సిన పనిలేదని, నాయకులు ధైర్యంతో ముందడుగు వేయాలని సలహా ఇచ్చారు. పార్టీని పటిష్ఠం చేసుకోవడంలో భాగంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికీ ముగ్గురితో సమన్వయ కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. "బీఆర్ఎస్ పాలనలో సాగునీరు, తాగునీరు, విద్యుత్‌ను సమృద్ధిగా అందించడంతోపాటు సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలుతో ప్రజలకు చేయాల్సింది చేశాం. అయినప్పటికీ.. వారు మనకు ప్రతిపక్ష పాత్ర ఇచ్చారు. మన విలువ ప్రజలకు తొందరలోనే తెలుస్తుంది" అన్నారు. రాష్ట్రంలో రైతు బంధు, దళితబంధు వంటి పథకాలు



తెలంగాణ భవన్‌లో పార్టీ నేతలతో మాట్లాడుతున్న కేసీఆర్

ఎన్నికల కోసం తేలేదని, ఒక విజన్‌తో తెచ్చానని కేసీఆర్ చెప్పారు.

ఎన్‌టీఆర్‌లాంటి నేతకే తప్పలేదు..

"రాజకీయాల్లో గెలుపోటములు సహజమే. ఎన్టీఆర్ లాంటి నేతకే ఒడుదొడుకులు తప్పలేదు.. ఆయన ముందు మనమెంత?" అని కేసీఆర్ ఈ భేటీలో వ్యాఖ్యానించినట్లు తెలిసింది. ఉమ్మడి రాష్ట్రంలో పాతాళానికి పడిపోయి కూడా మళ్లీ అధికారంలోకి వచ్చిన టీడీపీని చూసి నేర్చుకోవాల్సింది చాలా ఉందని పేర్కొన్నారు. "అప్పట్లో టీడీపీ మన పార్టీ కంటే దారుణంగా ఓటమి చవిచూసింది. అయినప్పటికీ.. తప్పులను సరిదిద్దుకొని తిరిగి చేజిక్కించుకుంది" అని పార్టీ శ్రేణులకు గుర్తుచేశారు. "అసెంబ్లీ ఎన్నికల్లో మనం ఓడిపోవడం కూడా మంచిదే.. గుర్రం ఏదో.. గాడిదేదో తెలుసుకునే అవకాశం రాష్ట్ర ప్రజలకు వచ్చింద"ని కేసీఆర్ వ్యాఖ్యానించారు. కాగా.. ఈ సమీక్షా సమావేశానికి భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు హాజరు కాలేదు. వెంకటరావు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడం లాంఛనమేనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

నలుగురు అభ్యర్థుల పేర్లు ఖరారు

రెండు రోజుల సమీక్షల అనంతరం కేసీఆర్ తమ పార్టీ తరఫున లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే నలుగురు అభ్యర్థుల పేర్లు ప్రకటించారు. కరీంనగర్ నుంచి బోయినపల్లి వినోద్‌కుమార్, పెద్దపల్లి నుంచి కొప్పుల ఈశ్వర్, ఖమ్మం నుంచి నామా నాగేశ్వరరావు, మహబూబాబాద్ నుంచి మాలోతు కవిత పోటీ చేస్తారని ఆయన వెల్లడించారు.

కాంగ్రెస్ మోసపూరిత వైఖరిని ప్రజలకు చెప్పండి: హరీశ్

అధికారంలోకి వచ్చి 3 నెలలు కావస్తున్నా ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ విఫలమైందని.. అసంపూర్తిగా అమలుచేసిన రెండు, మూడు హామీల చూపించి అన్నీ చేసినట్లు ప్రచారం చేసుకుంటోందని.. రాష్ట్రంలో ఆ పార్టీ అనుసరిస్తున్న మోసపూరిత వైఖరిని క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించి చెప్పాలని పార్టీ నేతలతో మాజీ మంత్రి టి.హరీశ్ రావు పేర్కొన్నారు. ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల నేతలతో కేసీఆర్ సమీక్ష అనంతరం తెలంగాణ భవన్‌లో ఆ రెండు నియోజకవర్గాల అభ్యర్థులు, ముఖ్యనేతలతో హరీశ్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి అనుసరించాల్సిన కార్యాచరణపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ మోసాలపై ఎక్కడికక్కడ నిలదీయాలని, ప్రజల్లో చర్చ జరిగేలా చూడాలని సూచించారు. గల్లీలో కాంగ్రెస్ ఉన్నా, తెలంగాణ సమస్యలు ఢిల్లీ వేదికగా ప్రశ్నించేందుకు, పరిష్కరించేందుకు బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులు గెలవాలన్నారు. కాగా.. ఖమ్మం లోక్‌సభ స్థానం నుంచి రాహుల్ గాంధీనే కాక ఎవరు పోటీ చేసినా ఎదుర్కొంటామని.. ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు స్పష్టం చేశారు. పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ వైపే ఉంటారన్నారు.



సిరిసిల్ల జిల్లా నారాయణపూర్‌లో జరిగే రేణుకామాత జమదగ్ని కల్యాణానికి రావాల్సిందిగా కేటీఆర్‌కు ఆహ్వాన పత్రిక అందిస్తున్న గౌడ సంఘం నేతలు

ఎల్ఆర్ఎస్‌పై బీఆర్ఎస్ పోరుబాట

» 6న నియోజకవర్గాల కేంద్రాల్లో ధర్నాలు

» 7న కలెక్టర్లు, ఆర్డీవోలకు వినతిపత్రాలు: కేటీఆర్

హైదరాబాద్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ (లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీం)పై తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ పోరు బాటకు సిద్ధమవుతున్నట్లు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. సోమవారం తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రులు సి.లక్ష్మారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్‌లతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ఎటువంటి ఫీజు వసూలు చేయకుండా ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ అనుమతులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇందుకుగాను తమపార్టీ ఆధ్వర్యంలో ఈనెల 6న అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో, హైదరాబాద్‌లోని జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ కార్యాలయాలవద్ద ధర్నాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఎల్ఆర్ఎస్ బాధితులను కలుపుకొని ఈ ధర్నాలు విజయవంతం చేయాలని బీఆర్ఎస్ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా 33 జిల్లాల పరిధిలో ఈనెల 7న జిల్లా కలెక్టర్లు, ఆర్డీవోలను కలిసి వినతిపత్రాలు సమర్పించాలని నిర్ణయించినట్లు కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎల్ఆర్ఎస్ ఫీజులు చెల్లించాలని చెబితే రక్తమాంసాలు పీలుస్తున్నామని నాడు విమర్శించారన్నారు. గతంలో తాము ఎల్ఆర్ఎస్ తెస్తే కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోర్టుకు వెళ్లారని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఎల్ఆర్ఎస్‌ను రద్దుచేస్తామని గతంలో భట్టివిక్రమార్క చెప్పారని, నో ఎల్ఆర్ఎస్.. నో టీఆర్ఎస్ అని వ్యాఖ్యానించారని గుర్తు చేశారు. అదేవిధంగా ఉచితంగా భూములను క్రమబద్ధీకరిస్తామని ఉత్తమ్ చెప్పారని, జనం సొమ్ము దోచుకోవడానికి ఎల్ఆర్ఎస్ తెచ్చారని సీతక్కకూడా అన్నారని పేర్కొన్నారు. ప్రజలపై ఆర్థికభారం మోపడానికి రంగం సిద్ధం చేశారని, రాష్ట్ర ప్రజల ద్వారా రూ.20వేల కోట్లు రాబట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తోందని కేటీఆర్ ఆరోపించారు.

ఉమ్మడి పాలమూరు నేతలతో కేటీఆర్ భేటీ

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక, లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి పార్టీ కార్యాచరణపై ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నేతలతో కేటీఆర్ సమావేశమయ్యారు. తెలంగాణ భవన్‌లో సోమవారం నిర్వహించిన ఈ సమావేశంలో మాజీ మంత్రులు నిరంజన్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నోటిఫికేషన్ విడుదల, నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పేరును ప్రస్తావించినట్లు తెలుస్తోంది. పార్టీ అధినేత దృష్టికి తీసుకువెళ్లి.. ఆయన పేరును ఖరారు చేయనున్నట్లు సమాచారం.

బయట పడిన చీకటి ఒప్పందం

» సభలో బీజేపీ, కాంగ్రెస్‌ల నైజం వెల్లడి

» చెవిలో పూలు పెట్టిన మోదీ, రేవంత్

» లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి కాంగ్రెస్ సాయం: ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

హైదరాబాద్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య ఉన్న చీకటి ఒప్పందం మరోసారి బయట పడిందని, ఆదిలాబాద్ సభలో ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం రేవంత్‌రెడ్డి అలై బలై తీసుకున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మోదీ వద్ద మోకరిల్లడాన్ని.. యావత్ తెలంగాణ చూసిందని, వారిద్దరి మధ్య ఉండే బడే భాయ్.. చోటే భాయ్ బంధం ప్రజల ముందే బహిర్గతమైందన్నారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో సోమవారం మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల కోసం కాంగ్రెస్, బీజేపీల మధ్య అవగాహన కుదిరిందని, ఉత్తర తెలంగాణలో బీజేపీకి కాంగ్రెస్ సహాయం చేస్తుందని ఆయన జోస్యం చెప్పారు. తెలంగాణ ప్రజల చెవిలో రేవంత్‌రెడ్డి కాలీఫ్లవర్ పెడితే.. మోదీ కమలం పువ్వు పెట్టారని ఆయన ఎద్దేవా చేశారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎఫ్ఆర్‌బీఎం పరిమితి దాటి రుణం అడిగితే.. కేంద్రం ఇబ్బంది పెట్టిందని.. అదే రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక తీసుకోవడానికి ఎలా అనుమతించారని ప్రశ్నించారు. ప్రధాని మోదీని సీఎం రేవంత్ ఒక్క మాట కూడా అనరని, మాజీ సీఎం కేసీఆర్‌పై మాత్రం ఒంటికాలితో లేస్తారని ధ్వజమెత్తారు. ప్రధాని మోదీ.. అదానీ బంధంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు చేస్తుంటే.. రేవంత్ మాత్రం అదానీతో ఒప్పందం చేసుకుంటున్నారని, ఈ ఇద్దరు కాంగ్రెస్ నేతల్లో ఎవరిని నమ్మాలని పల్లా రాజేశ్వర్ రెడ్డి నిలదీశారు.

ఓఆర్ఆర్ లీజు బేస్ ప్రైస్ రూ.7300 కోట్లు!

(మొదటి పేజీ తరువాయి)

అప్పగించడంపై నిరుడు ఏప్రిల్ 28న 'ఆంధ్రజ్యోతి' ప్రధాన సంచికలో.. 'రాసిచ్చేశారు' అనే శీర్షికతో ప్రచురించిన కథనం రాష్ట్ర రాజకీయాల్లో దుమారం సృష్టించింది. తాము అధికారంలోకి వచ్చాక దీనిపై విచారణ జరిపిస్తామని టీపీసీసీ చీఫ్‌గా రేవంత్ రెడ్డి అప్పట్లో ప్రకటించారు. సీఎం కాగానే దీనిపై హెచ్ఎండీఏ అధికారుల నుంచి పూర్తిస్థాయి నివేదిక కోరారు. టెండర్లు ఆహ్వానించినప్పుడు బేస్‌ప్రైస్‌ను ప్రభుత్వం ప్రకటించకపోయినప్పటికీ.. టెండర్ వేసిన నాలుగు సంస్థల్లో ఐఆర్‌బీ సంస్థ రూ.7272 కోట్లు, దినేష్‌చంద్ర ఆర్ అగర్వాల్ ఇన్‌ఫ్రా రూ.7007 కోట్లు, గవర్ కన్‌స్ట్రక్షన్ రూ.6767 కోట్లు, ప్రస్తుతం టోల్ వసూలు చేస్తున్న ఈగల్ ఇన్‌ఫ్రా రూ.5643 కోట్ల మేర బిడ్‌లను కోట్ చేశాయి. అత్యధికంగా కోట్ చేసిన ఐఆర్‌బీ సంస్థను.. 'మరింత అధికంగా చెల్లిస్తారా?' అని ప్రభుత్వ వర్గాలు కోరగా రూ.7380 కోట్లు చెల్లించేందుకు ఆ సంస్థ ముందుకొచ్చినట్లు అధికారులు ప్రకటించారు. ఓఆర్ఆర్‌పై ఏటా పెరిగే వాహనాలు, 3 నుంచి 4 శాతం మేర పెరిగే టోల్ చార్జీలతో ఏడాదికి కనీసం ఐదు శాతం ఆదాయం పెరిగినా సర్కారుకు భారీగా ఆదాయం పెరుగుతుంది. అయినా.. 30 ఏళ్ల లీజుకు బేస్‌ప్రైస్‌ను రూ.7300 కోట్లుగా నిర్ణయించడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాగా.. ఓఆర్ఆర్ టీవోటీ ఫైనాన్షియల్ బిడ్‌ల ఇనిషియల్ ఎస్టిమేటెడ్ కన్సెషన్ వాల్యూను (ఐఈసీవీ) నిర్ధారించడానికి అప్పట్లో ఏర్పాటు చేసిన ఐఏఎస్ అధికారుల కమిటీయే రూ.7380 కోట్ల లీజు చెల్లించడానికి ఐఆర్‌బీ సంస్థను ఒప్పించినట్లు తెలిసింది. ఈ మేరకు.. గత ఏడాది ఆగస్టు 12 అర్ధరాత్రి నుంచి ఓఆర్ఆర్ ప్రైవేటు సంస్థ లీజులోకి వెళ్లగా, 11వ తేదీనే ప్రభుత్వానికి రూ.7380 కోట్ల చెక్కు అందింది. దాన్ని హెచ్ఎండీఏ ఖాతాలో 12న జమ చేయగా, మరుసటి రోజే రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆ సొమ్మును రాష్ట్ర ఖజానాకు మళ్లించారు. ఆ మొత్తాన్ని హైదరాబాద్ మహా నగర అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు వాడతామని.. అప్పటి సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ప్రకటించారు. కానీ, ఆ సొమ్మును రైతు రుణమాఫీకి వినియోగించినట్లు సమాచారం.

రహదారులు రక్తసిక్తం!

» రోడ్డు ప్రమాదాల్లో 11 మంది దుర్మరణం

కొత్తకోట, సదాశివపేట, పటాన్ చెరు, బోయినపల్లి, మార్చి 4: రాష్ట్రంలో రహదారులు రక్తసిక్తమయ్యాయి! వేర్వేరు జిల్లాల్లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 11 మంది దుర్మరణం చెందారు. నిశ్చితార్థానికి వెళ్తున్న కుటుంబసభ్యుల కారు అదుపుతప్పి చెట్టును ఢీకొనడంతో అందులోని వారిలో ఐదుగురు దుర్మరణం చెందారు. మరో ఐదుగురు తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ ఘటన సోమవారం వనపర్తి జిల్లా కొత్తకోట మండలంలో చోటుచేసుకుంది. కర్ణాటక రాష్ట్రంలోని బళ్లారి పట్టణం బసవన్నకుంటకు చెందిన సలీమాబీ మనవడు అలీకి హైదరాబాద్‌లోని ఓ కుటుంబంతో పెళ్లి సంబంధం ఖాయమైంది. సోమవారం హైదరాబాద్‌లో నిశ్చితార్థం ఉన్నందున సలీమా బీ కుటుంబసభ్యులతో కలిసి ఆదివారం రాత్రి ఎర్టిగా కారులో బళ్లారి నుంచి బయలుదేరారు. అలీ డ్రైవింగ్ చేస్తున్నాడు. సోమవారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో కొత్తకోట సమీపంలోని బైపాస్ రోడ్డులో వారి కారు జాతీయ రహదారి పక్కనున్న చెట్టును ఢీకొంది. కారు ముందుభాగం నుజ్జునుజ్జయింది. దీంతో ఘటనా స్థలంలోనే అబ్దుల్ రెహమాన్ (39), రుమానా (2), సలీమా బీ (95), రోషిణి (4), హసిఫా రిఫాత్ (7 నెలలు) మృతి చెందారు. అలీ, షఫీ, హసన్, ఖదీర్, అబీబ్‌లకు తీవ్రగాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ప్రమాద స్థలానికి చేరుకొని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించారు. తర్వాత షఫీ, హసన్, ఖదీర్, అబీబ్‌లను మెరుగైన వైద్యం కోసం కర్నూల్ ఆస్పత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించినట్లు ఎస్సై మంజునాథ్‌రెడ్డి తెలిపారు. అతివేగం, నిద్రమత్తు ప్రమాదానికి కారణంగా తెలుస్తోందన్నారు. ఈ ప్రమాదంలో చిన్నదెబ్బ కూడా తగలకుండా సమీరా (8) బయటపడింది.

ఇదిలా ఉండగా.. బంధువు అంత్యక్రియలకు వెళ్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో దంపతులిద్దరూ దుర్మరణంపాలైన ఘటన కామారెడ్డి జిల్లాలో సోమవారం చోటుచేసుకుంది. సదాశివనగర్‌కు చెందిన దంపతులు ఏనుగు జనార్దన్ రెడ్డి(49), ఏనుగు ప్రతిభ (42) మండలంలోని పద్మాజీవాడి గ్రామంలో తమ బంధువు మృతి చెందడంతో అంత్యక్రియలకు స్కూటీపై బయలుదేరారు. పద్మాజీవాడి వద్ద గుర్తుతెలియని వాహనం వెనుక నుంచి అతివేగంగా ఢీకొట్టడంతో స్కూటీపై నుంచి వారిద్దరూ కింద పడ్డారు. ప్రతిభపై నుంచి వాహనం వెళ్లడంతో ఆమె శరీరం నుజ్జునుజ్జయి అక్కడికక్కడే మృతి చెందింది. జనార్దన్ కాలుపై నుంచి కూడా వాహనం వెళ్లడంతో కాలు తెగి రోడ్డుకే అతుక్కుపోయింది. అతన్ని వెంటనే హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించిన కొద్దిసేపటికే మృతి చెందాడు. కాగా సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఐనోల్ గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో బిహార్‌కు చెందిన సూరజ్(34), ఉత్తరప్రదేశ్‌కు చెందిన ధర్మేందర్(30) అనే భవన నిర్మాణ కార్మికులు మృతి చెందారు. ఆదివారం రాత్రి పల్సర్ బైక్‌పై పటాన్‌చెరు నుంచి ఐనోల్ మీదుగా కంజర్ల గ్రామం వైపు వెళ్తుండగా గుర్తు తెలియని కారు ఢీకొట్టిన ఘటనలో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. ఇదిలా ఉండగా..రోడ్డు పక్కన పార్క్ చేసివున్న బొలేరో వాహనాన్ని షేక్ మహ్మద్ హుస్సేన్ (14) అనే విద్యార్థి నడుపుతున్న ద్విచక్రవాహనం ఢీకొట్టింది. శనివారం జరిగిన ఘటనలో అతను చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందగా వెనుక కూర్చున్న మరో విద్యార్థికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన సికింద్రాబాద్‌లోని బోయినపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.



వనపర్తి జిల్లా ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు

ఔటర్‌పై కారు ఢీకొని.. ఆర్మీ జవాన్ దుర్మరణం

నార్సింగ్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): ఔటర్ రింగ్ రోడ్డు దాటుతుండగా గచ్చిబౌలి నుంచి ఎయిర్‌పోర్టు వైపు వెళుతున్న గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఆర్మీ జవాను మృతిచెందాడు. నార్సింగ్ వద్ద సోమవారం ఈ ఘటన జరిగింది. ప్రమాదం అనంతరం వాహనం ఆగకుండా వెళ్లిపోయింది. మృతుడు గోల్కొండ ఆర్టిలరీ సెంటర్‌లో ఆర్మీ జవాన్‌గా విధులు నిర్వహిస్తున్నారని, అయన పేరు కులాన్ అని నిర్ధారించారు. మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు. అయితే కులాన్‌ను ఓ రెడీ మిక్సర్ వాహనం ఢీకొట్టినట్లు సమాచారం. ఘటన తర్వాత కులాన్ మృతదేహం చాలా సేపటి దాకా అక్కడే ఉందని, వాహనదారుల్లో ఎవ్వరూ పట్టించుకోలేదని ఓ పోలీసు అధికారి వెల్లడించారు. మరి.. కులాన్ ఔటర్ రింగ్ రోడ్డువైపుకు ఎందుకు ఎక్కాడు? ఎక్కడికి వెళుతున్నాడు? అనే వివరాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. పాదచారులకు ఔటర్ రింగ్ రోడ్డుపైకి ప్రవేశం ఉండదు. కొంతమంది ఎయిర్ పోర్టుకు గానీ, గచ్చిబౌలికి గానీ వెళ్లాలన్నా ఔటర్ రింగ్‌రోడ్డుపైకి ఎక్కి షేరింగ్ ట్యాక్సీలను ఆపి ఎక్కడం లేదా లిఫ్ట్ అడిగి ఎక్కడం చేస్తుంటారు. ఆ రకంగా ఇతను ఎక్కడకైనా వెళ్లేందుకు వచ్చాడా? అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కాళేశ్వరం అక్రమాలపై న్యాయవిచారణ

» కమిషన్ ఆఫ్ ఎంక్వైరీ యాక్ట్ సెక్షన్ 3(1) ప్రకారం ఆదేశిస్తాం

» సుప్రీంకోర్టు లేదా హైకోర్టు మాజీ న్యాయమూర్తితో ఎంక్వైరీ

» మా విజ్ఞప్తి మేరకు ఆరుగురు సభ్యులతో ఎన్‌డీఎస్‌ఏ కమిటీ

» హైకోర్టుకు లిఖితపూర్వకంగా నివేదించిన రాష్ట్ర ప్రభుత్వం

» కాంగ్రెస్ నేత నిరంజన్ పిటిషన్ నాలుగు నెలలకు వాయిదా

హైదరాబాద్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అక్రమాలపై న్యాయవిచారణ జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు లిఖిత పూర్వకంగా తెలిపింది. కమిషన్ ఆఫ్ ఎంక్వైరీ యాక్ట్-1952 సెక్షన్ 3 (1) అధికారాలను ఉపయోగించుకుని విచారణకు ఆదేశిస్తామని నివేదించింది. కాళేశ్వరం అక్రమాలపై సీబీఐ విచారణ చేపట్టాలని కోరుతూ కాంగ్రెస్ నేత జి.నిరంజన్ దాఖలు చేసిన పిటిషన్‌పై చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జూకంటి అనిల్‌కుమార్ ధర్మాసనం సోమవారం మరోమారు విచారణ చేపట్టింది. దీనిపై ఏ నిర్ణయం తీసుకున్నారో తెలియజేయాలన్న హైకోర్టు గత ఆదేశాల మేరకు.. అడ్వొకేట్ జనరల్ ఏ.సుదర్శన్ రెడ్డి ప్రభుత్వ వాదనను ధర్మాసనానికి తెలియజేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి పలు అక్రమాలు జరిగినట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చిందని ఆయన తెలిపారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్ఏ) నిరుడు అక్టోబర్ 24, 25 తేదీల్లో ప్రాజెక్టును సందర్శించి.. ప్రాథమిక విచారణ చేపట్టిందని.. మేడిగడ్డ పిల్లర్ల కుంగుబాటుకు కారణాలు వివరిస్తూ గత నవంబర్ 1న ప్రభుత్వానికి లేఖ రాసిందని తెలిపారు. దీనిపై పూర్తిస్థాయి దర్యాప్తు అవసరమని అథారిటీ తన లేఖలో సూచించిందని ఏజీ పేర్కొన్నారు. "డ్యామ్ సేఫ్టీ అథారిటీ లేఖ నేపథ్యంలోనే రాష్ట్ర ప్రభుత్వం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ దర్యాప్తునకు ఆదేశించింది. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ప్రాథమిక దర్యాప్తును పూర్తిచేసి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికను సమర్పించింది. సదరు ప్రాథమిక నివేదిక ఆధారంగా ప్రభుత్వం పలుచర్యలు తీసుకుంది. ఈఎన్సీ (ఐ) రామగుండం ఎన్.వెంకటేశ్వర్లు సర్వీసును టెర్మినేట్ చేశాం. దాంతోపాటు ఈఎన్సీ (జనరల్)ని రాజీనామా చేయాల్సిందిగా కోరాం. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ తుది నివేదిక వచ్చిన తర్వాత బాధ్యులైన అధికారులపై పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటాం." అని వివరించారు. అలాగే.. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌లను పూర్తిస్థాయిలో తనిఖీ చేయాలంటూ ఫిబ్రవరి 13న రాష్ట్ర ప్రభుత్వం ఎన్‌డీఎస్‌ఏకి లేఖ రాసిందని.. ఈమేరకు ఆరుగురు సభ్యులతో ఎన్‌డీఎస్‌ఏ ఒక కమిటీని ఏర్పాటు చేస్తూ మార్చి 1న ఆదేశాలిచ్చిందని వెల్లడించారు. బరాజ్‌ల దుస్థితికి కారణాలు.. పునరుద్ధరణకు తీసుకోవాల్సిన చర్యలను కమిటీ సిఫారసు చేయనుందని చెప్పారు. ప్రభుత్వ వాదనలు నమోదు చేసుకున్న ధర్మాసనం.. ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యల నేపథ్యంలో విచారణను నాలుగు నెలలకు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది.

సర్దుబాటుతోనే సరి


కాగజ్‌నగర్ ఆసుపత్రి ఆవరణలో మూలన పడిన 104 వాహనం

- త్రిశంకు స్వర్గంలో 104 ఉద్యోగులు
- అయిదు నెలలుగా అంతని వేతనాలు
- వేతనాలు చెల్లించడంలో ఉన్నతాధికారుల నిర్లక్ష్యం
- ఉమ్మడి జిల్లాలో 156 మంది ఉద్యోగుల ఆవేదన

పెంచికలపేట, మార్చి 4: గ్రామీణ ప్రాంతాల్లో దీర్ఘకాలిక వ్యాధి గ్రస్థులకు మెరుగైన సేవలు అందించిన 104 వ్యవస్థకు గత ప్రభుత్వం మంగళం పలికింది. దీంతో 104 వాహనాల్లో పనిచేస్తున్న ఉద్యోగులను వివిధ ప్రభుత్వ ఆసుపత్రుల్లో సర్దుబాటు చేసింది. కానీ జీతాలు మాత్రం సకాలంలో ఇవ్వకపోవడంతో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఉన్నతాధికారులు వారికి జీతాలు చెల్లించడంలో తీవ్ర నిర్లక్ష్యం కనబరుస్తున్నారు. వాహనాలను పక్కన పెట్టినప్పటి నుంచి సిబ్బంది సేవలను వినియోగించుకుంటున్నా వేతనాల విషయంలో పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది.

గత ఏడాది అక్టోబరు నుంచి..

104లో పనిచేస్తూ ఇతరశాఖల్లో సర్దుబాటు చేసిన ఉద్యోగులకు గత ఏడాది అక్టోబరు నుంచి జీతాలు రాకపోవడంతో కు టుంబాలను పోషించలేక అప్పుల పాలవుతున్నారు. 104 వాహనాల్లో విధులు నిర్వర్తించిన ఉద్యోగులు రెండేళ్ల క్రితం ల్యాబ్ టెక్నీషియన్, డ్రైవర్, డేటా ఎంట్రీ ఆపరేటర్, సెక్యూరిటీ గార్డ్ సేవలందించే వారు, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 156మంది ఉద్యోగులు ఉండగా, 2022 జనవరిలో 104సేవలు రద్దు చేశాక సిబ్బందిని ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో వైద్యశాఖలో సర్దుబాటు చేశారు. అప్పటి నుంచి జీతాలు సక్రమంగా చెల్లించకపోవడంతో ఇబ్బందులు పడుతూ నెట్టుకొస్తున్నారు. కానీ అయిదు నెలలుగా జీతాలు అందకపోవడంతో తీవ్రఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి సారించి తమ గోడు పట్టించుకోని వేతనాలు చెల్లించాలి వేడ్కొంటున్నారు.

తుప్పు పడుతున్న వాహనాలు..

మరో పక్క 104సేవలను రద్దు చేసిన ప్రభుత్వం వాహనాల నిర్వహణ కూడా గాలికి వదిలేసింది. 104 సేవలు 2008లో అందుబాటులోకి వచ్చాయి. ఉమ్మడి జిల్లాలో సుమారుగా 45వాహనాల ద్వారా లక్షల మందికి సేవలందించారు. అయితే సేవలు నిలిచిపోయాక వాహనాలను మూలన పడేశారు. రెండేళ్లుగా వానకు తడిసి ఎండకు ఎండి అవి తుప్పు పట్టాయి. లక్షలు వెచ్చించి కొన్న వాహనాలు పిచ్చి మొక్కలకు ఆవాసాలై పూర్తి శిథిలావస్థకు చేరుతున్నాయి.

దుర్భర పరిస్థితి ఎదుర్కొంటున్నాం..

మహేందర్, 104 ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు



ఆరు నెలలు కావస్తున్నా వేతనాలు రాక దుర్భర పరిస్థితిని ఎదుర్కొంటున్నాం. కుటుంబ పోషణ ఇబ్బందిగా మారింది. జిల్లాలో 31మంది 104 ఉద్యోగులం ఉన్నాం. మాగోడును అర్థం చేసుకుని ఇప్పటి కైనా అధికారులు స్పందించి వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలి.


ఆసిఫాబాద్ ఆసుపత్రిలో మూలన పడిన 104 వాహనం

ప్రజావాణి సమస్యల పరిష్కారానికి కృషి

ఆసిఫాబాద్, మార్చి 4: ప్రజావాణి ద్వారా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని అదనపుకలెక్టర్ దాసరి వేణు అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. రెబ్బెన మండలం కొండపల్లికి చెందిన భారతి తాను పదవతరగతి చదువుకున్నానని తనకు ఉపాధికల్పించాలని దరఖాస్తు అందజేసింది. రెబ్బెన మండలం గోలేటికి గ్రామానికిచెందిన గౌతం గ్రామశివారులో తనభూమి రికార్డుల్లో నమోదు కాలేదని, సింగరేణి భూసేకరణ రీసర్వే చేయించి ఆదుకోవాలని దరఖాస్తు అందజేశారు. వాంకిడి మండలం మార్కగూడ గ్రామానికి చెందిన కోవ బాపు రావు గిరివికాస కింద బోరు వేయించానని విద్యుత్‌కనెక్షన్ ఇప్పించాలని అర్జీలు సమర్పించారు. ఆసిఫాబాద్ పట్టణంలోని ఆర్‌ఆర్ కాలనీకి చెందిన పెందూర్ భువనేశ్వరి తాను కులంతార చేసుకున్నానని ఇద్దరుపిల్లలతో అద్దెఇంట్లో నివాసం ఉంటున్నానని తనకు ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని దరఖాస్తు అందజేశారు. కాగజ్‌నగర్ పట్టణం బసంతినగర్‌కు చెందిన సుబోద్ తనకు వృద్ధాప్య పెన్షన్ మంజూరుచేయాలని, పెంచకలపేట మండలం ఆగర్ గూడకు చెందిన శారద తనభర్త తెలంగాణ సాంస్కృతికసారధి కళాకారుడిగా పనిచేస్తూ అనారోగ్యంతో మృతిచెందాడని తనకూతురు చదువు, పోషణకోసం ఉపాధి కల్పించాలని అర్జీ సమర్పించింది. దహెగాం మండలం బీబ్రా గ్రామానికి చెందిన భీమయ్య తన తాతకు చెందిన భూములు ఇతరుల పేరిట రికార్డయ్యాయని, దీన్ని సవరించి వారసులమైన తమపేరిట నమోదు చేయాలని దరఖాస్తు అందజేశారు. కాగజ్‌నగర్ పట్టణంలోని కాపువాడకు చెందిన పోతరాజుల ప్రమీల తనకు భట్టుపల్లి శివారులో వారసత్వ భూమి ఉందని ఈ భూమికి పట్టాదారు పాసుపుస్తకం ఇప్పించాలని దరఖాస్తు అందజేశారు. కాగజ్‌నగర్ మండలం చింతగూడ(కె)కు చెందిన పిర్సింగుల శోభ వితంతుపెన్షన్ మంజూరు చేయాలని అర్జీ సమర్పించారు. ఆసిఫాబాద్ పట్టణానికిచెందిన మీసేవఆపరేటర్ గడ్డల ప్రణయ్‌కుమార్ ధరణి పోర్టల్‌లో క్యాన్సల్ అయినస్లాట్‌యొక్క రీఫండ్‌డబ్బులను ఇప్పించాలని వినతిపత్రాన్ని అందజేశారు. గోలేటికిచెందిన పోశం తనతాతల నుంచి వారసత్వంగా వస్తున్న భూమివివరాలు ఆన్‌లైన్‌లో నమోదుచేసి పాసుపుస్తకం ఇప్పించాలని, గోలేటికి చెంది మాధవి తనకు గ్రామ శివారులో ఉన్న ఇల్లు భూసేకరణలో పోతోందని రీసర్వేచేయించి పునరావాసం, జీవనోపాధి కల్పించాలని దరఖాస్తు అందజేసింది.

ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకుంటాం: ఎస్పీ

ఆసిఫాబాద్, మార్చి 4: శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరష్కారానికి బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకుంటామని ఎస్పీ సురేష్‌కుమార్ అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజావాణి సందర్భంగా జిల్లాలోని వివిధప్రాంతాల నుంచి వివిధ సమస్యలపై బాధితుల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పోలీసు పరిధిలోని ప్రతిఅంశాన్ని చట్టపరిధిలో పరిష్కరించడంలో బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

నీటిఎద్దడి లేకుండా చూడాలి


వీసీలో పాల్గొన్న అదనపు కలెక్టర్, అధికారులు

ఆసిఫాబాద్, మార్చి 4: వేసవిలో ప్రజలకు తాగునీటి ఇబ్బంది లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా అన్నారు. సోమవారం హైదరాబాద్‌నుంచి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల అదనపుకలెక్టర్, జిల్లాఅధికారులతో తాగునీటి సరఫరాపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వేసవికాలంలో ప్రజలు తాగునీటికిఎలాంటి ఇబ్బందులు పడకుండా అవసమైన నీటిని అందించేందుకు ప్రణాళిక రూపొందించాలన్నారు.

ఎమ్మార్సీ కార్యాలయంలో కంప్యూటర్ల చోరీ

దహెగాం, మార్చి 4: మండలకేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో రెండు కంప్యూటర్లు చోరీకి గురైనట్లు ఎస్సై సనత్‌కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం సాయత్రం ఎమ్మార్సీ కార్యాలయం సిబ్బంది విధులు ముగించుకుని కార్యాలయానికి తాళం వేసి వెళ్లినట్లు తెలిపారు. సోమవారం ఉదయం 10గంటలకు కార్యాలయానికి చేరుకునే సరికి తలుపులు పగులగొట్టి ఉండడాన్ని చూసి ఎంఐఎస్ కోఆర్డినేటర్ రాజేష్ పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు ఎమ్మార్సీ కార్యాలయానికి వెళ్లి పరిశీలించగా కంప్యూటర్లు చోరీకిగురైనట్లు గుర్తించామని ఈమేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

బెజ్జూరు, మార్చి 4: పదోతరగతి విద్యార్థులు వార్షికపరీక్షల్లో ఉత్తమఫలితాలు సాధించాలని జీసీడీవో శకుంతల అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బాలికలగిరిజనఆశ్రమపాఠశాల, కుంటమాలనేపల్లి ఆశ్రమపాఠశాలను ఆమెతనిఖీ చేశారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

వాంకిడి, మార్చి 4: మండలంలోని బెండారలోని ఆదర్శ డిగ్రీకళాశాలలో సోమవారం అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. మహిళలు రాజకీయ, ఆర్థిక, సామాజికరంగాల్లో స్వావలంబన సాధించేలా కృషిచేసిలింగ సమానత్వాన్ని సాధించాలని ప్రిన్సిపాల్‌కనకయ్య తెలిపారు.

రేపు వాహనాల వేలం

ఆసిఫాబాద్ రూరల్, మార్చి 4: జిల్లా ఎక్సైజ్ అధికారి బి జ్యోతికిరణ్ సమక్షంలో ఈనెల 6న బుధవారం అక్రమరవాణాలో పట్టుబడిన వాహనాలకు వేలంపాట నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సీఐ దీపక్‌తెలిపారు. మిగతా వివరాలకోసం ఎక్సైజ్‌స్టేషన్‌లో సంప్రదించాలని కోరారు.

రేపు జిల్లా జట్ల ఎంపిక పోటీలు

ఆసిఫాబాద్, మార్చి 4: ఉమ్మడి ఆదిలాబాద్‌జిల్లా అండర్-19జూనియర్ బాలురజట్టు ఎంపిక పోటీలు ఈనెల6న నిర్వహిస్తున్నట్లు ఉమ్మడిజిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్య దర్శులు గోనె శ్యాంసుందర్‌రావు, కనపర్తి రమేష్ తెలిపారు. ఆసక్తిగల వారు ఎంపిక పోటీల్లో పాల్గొనాలని కోరారు. మరిన్ని వివరాల కోసం కోచ్ చునార్కర్ అరవింద్(9550909870)ను సంప్రదించాలన్నారు.

వంతెన రద్దును నిరసిస్తూ నిరసన

కౌటాల, మార్చి 4: మండలంలోని గుండాయిపేటనుంచి మహారాష్ట్ర నందివర్ధ వార్దానదిపై హైలెవల్ వంతెన నిర్మాణానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం రూ.75కోట్లు మంజూరు చేయగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేయడాన్ని నిరసిస్తూ సోమవారం మండల కేంద్రంలో గ్రామస్థులు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే బ్రిడ్జికి సంబంధించి టెండర్లు వేయించి పనులు వెంటనే ప్రారంభించాలని కోరారు. అనంతరం తహసీల్దార్ పుష్పలతకు వినతిపత్రం అందజేశారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఆసిఫాబాద్‌రూరల్, మార్చి 4: ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్ధమయ్యే ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ యువతకు ఎస్సీ స్టడీసర్కిల్ ఉమ్మడిజిల్లా ఆధ్వర్యంలో అందించే ఉచిత రెసిడెన్షియల్ శిక్షణకు దరఖాస్తులు చేసుకోవాలని ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ రమేష్ తెలిపారు. మంచిర్యాల, నిర్మల్, ఆసిఫాబాద్, ఆదిలాబాద్ జిల్లాలో డిగ్రీ ఉత్తీర్ణత సాధించిన వారు ఈ నెల6లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్, మార్చి 4: జిల్లా కలెక్టర్‌గా వెంకటేష్ దోత్రే సోమవారం బాధ్యతలను స్వీకరించారు. 2017 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన ఆయన కర్నాటక రాష్ట్రానికి చెందినవారు. 2014లో ఐపీఎస్‌గా ఎంపికై అస్సాం రాష్ట్రంలో మూడు సంవత్సరాలపాటు విధులు నిర్వహించారు. 2017లో సివిల్స్ సాధించి ముస్సోరిలో శిక్షణ అనంతరం తెలంగాణ రాష్టానికి కేటాయించారు. మొదటగా కామరెడ్డి అదనపుకలెక్టర్‌గా పని చేసి ఆ తర్వాత గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఖైరతాబాద్ జోనల్ కమిషనర్‌గా విధులు నిర్వహించారు. ఆసిఫాబాద్ జిల్లాకలెక్టర్‌గా ప్రభుత్వం బదిలీ చేయడంతో తొలిసారిగా కలెక్టర్‌గా అయన బాధ్యతలను స్వీకరించారు. అంతకుముందు అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు, ఆసిఫాబాద్ ఆర్డీవోలోకేష్‌రావు, డీపీఆర్వో సంపత్‌కుమార్ ఆయనకు ఘనస్వాగతం పలికి పూల మొక్కలను అందజేశారు.

జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి:

జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని, కలెక్టర్‌గా ఇది తన తొలిపోస్టింగ్ అని దీనిని ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన వెంకటేష్ దోత్రే అన్నారు. కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా కలెక్టర్‌గా పదవీబాధ్యతలు స్వీకరించిన తర్వాత జోడేఘాట్‌లోని కుమరంభీం, జైనూరు మండలంలోని మార్లవాయిలోని హైమన్‌డార్ఫ్‌లకు నివాళులర్పించానన్నారు. జిల్లాలోని ప్రజల అవసరాలను గుర్తించి వారు ఎదుర్కొంటున్న సమస్యలనుపరిష్క రించేందుకు కృషి చేస్తానన్నారు. త్వరలోశాఖల వారీగా సమీక్ష నిర్వహించి క్షేత్రస్థాయిలో ప్రజాసమస్యలపై దృష్టిసారి స్తామన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు జిల్లాలో నెలకొన్న సమస్యలను అయనదృష్టికి తీసుకువెళ్లగా త్వరలోనే పరిష్కస్తానని అన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ దాసరివేణు, డీపీఆర్వో సంపత్‌కుమార్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ఎస్పీ

జిల్లాకలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన వెంకటేష్‌దోత్రేను కలెక్టర్ కార్యాలయంలో ఎస్పీ కె సురేష్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా వారు జిల్లాలో శాంతి భద్రతలు తదితర అంశాలను చర్చించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దీపక్ తివారి, డీఎస్పీ సదయ్య, సీఐ సతీష్ పాల్గొన్నారు.


కలెక్టర్‌కు బొకేను అందజేస్తున్న ఎస్పీ సురేష్‌కుమార్

మార్లవాయిని సందర్శించిన కలెక్టర్

జైనూర్: మండలంలోని మార్లవాయి గ్రామాన్ని సోమవారం జిల్లా నూతన కలెక్టర్ వెంకటేష్ దోత్రే, అదనపు కలెక్టర్ దీపక్ తివారి సందర్శించారు. ఈ సందర్భంగా మార్లవాయిలో ఆదివాసులతో సహజీవనం చేసిన త్యాగమూర్తులు మానవపరిణామ శాస్త్రవేత్త ప్రొఫెసర్ హైమన్ డార్ఫ్, ఆయన సతీమణి బెట్టి ఎలిజిబెత్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. హైమన్‌డార్ఫ్ దంపతులు ఆదివాసులకు చేసిన సేవల్ని గ్రామస్థులతో అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి తుకారాం, సర్పంచ్ కనక ప్రతిభ, గ్రామ కార్యదర్శులు మనోజ్‌కుమార్, చెన్న మధుకర్, ఉపసర్పంచ్ జుగునాక సావిత్రిబాయి తదితరులు పాల్గొన్నారు.

కుమరం భీంకు నివాళులు అర్పించిన కలెక్టర్

కెరమెరి: కలెక్టర్ వెంకటేష్ దోత్రె సోమవారం మండలంలోని జోడేఘాట్‌ను సందర్శించి భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం భీం సమాధివద్ద పూజలు నిర్వహించి శ్రద్ధాంజలి ఘటించారు. మ్యూజియంను సందర్శించి అందులోని గిరిజన కళాకృతులను, గిరిజన సంస్కృతి చిహ్నంగా నిలిచే గుస్సాడీ ప్రతిమలను తిలకించారు. ఆయనవెంట అదనపుకలెక్టర్ దీపక్‌తివారి, తహసీల్దార్ దత్తు ప్రసాద్, ఎంపీడీవో కృష్ణారావు, ఎంపీపీ మోతీరాం, ఎంపీవో అంజద్‌పాషా ఉన్నారు.

మున్సిపల్ చైర్‌పర్సన్‌గా షాహిన్ సుల్తానా

- వైస్‌చైర్మన్‌గా రాజేందర్ ఏకగ్రీవ ఎన్నిక

కాగజ్‌నగర్, మార్చి 4: కాగజ్‌నగర్ 19వ వార్డుకు చెందిన షాహిన్‌సుల్తానాను మున్సిపల్ చైర్‌పర్సన్‌గా, 15వవార్డు కౌన్సిలర్ స్వామిషెట్టి రాజేందర్‌ను వైస్‌చైర్మన్‌గా సోమవారం మిగితా కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాగజ్‌నగర్ మున్సిపల్ కౌన్సిలర్లతో ఆర్డీవో సురేష్ సమావేశం ఏర్పాటుచేశారు. నూతనచైర్మన్‌గా కోసం 19వ వార్డుకు చెందిన షాహిన్ సుల్తానాను తాను ప్రతిపాదిస్తున్నట్టు కౌన్సిలర్ శివప్రసాద్ ప్రకటించగా, విద్యావతి బలపరుస్తున్నట్టు తెలిపారు. ఇందుకు పాలకవర్గ సభ్యుల్లో 25మంది ఒకేసారి చేతులెత్తారు. దీంతో చైర్‌పర్సన్‌గా షాహిన్ సుల్తానా ఎంపికైనట్టు ప్రత్యేకఅధికారి ప్రకటించారు. అలాగే వైస్‌చైర్మన్ కోసం వార్డు నెం.15 రాజేందర్‌ను తాను ప్రతిపాదిస్తున్నట్టు కౌన్సిలర్ జయచందర్ తెలిపారు. అలాగే బంక శివ కౌన్సిలర్ బలపరుస్తున్నట్టు తెలుపగా 21మంది కౌన్సిలర్లు చేతులెత్తి మద్దతు పలికారు. కేవలం నలుగురు కౌన్సిలర్లు మద్దతు పలుకకుండా బయటికి వెళ్లిపోయారు. అనంతరం ప్రత్యేక అధికారి ఆర్డీవో మాట్లాడుతూ మున్సిపల్ వైస్‌చైర్మన్‌గా రాజేందర్‌ను ఎన్నికైనట్టు ప్రకటించారు. తొలుతచైర్‌పర్సన్‌కు ప్రమాణస్వీకారం చేయించి సంత కం తీసుకున్నారు. అనంతరం వైస్‌చైర్మన్‌కు కూడా ప్రమాణ స్వీకారం చేయించారు. మున్సిపల్‌చైర్మన్, వైస్‌చైర్మన్‌ఎన్నిక ఉండటంతో కాగజ్‌నగర్ పట్టణ సీఐ శంకరయ్య, రూరల్ సీఐ నాగరాజు ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

తొలి మైనార్టీమున్సిపల్ చైర్‌పర్సన్‌గా షాహిన్ సుల్తానా

కాగజ్‌నగర్ మున్సిపాల్టీ చైర్‌పర్సన్‌గా మైనార్టీ వర్గానికి చెందిన షాహిన్ సుల్తానా తొలిసారిగా ఎంపికయ్యారు. దీంతో అందరూ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

అంబరాన్నంటిన సంబరాలు..

కాగజ్‌నగర్ మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్ ఎంపికైన తర్వాత బీఆర్‌ఎస్‌నాయకులు పెద్దఎత్తున రంగులు చల్లుకుంటూ సంబరాలు జరిపారు. ఈ సంబరాల్లో కోనేరు చారిటబుల్ ట్రస్టు చైర్మన్ కోనేరు వంశీ, కోనేరు ఫణి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం నేరుగా మాజీ ఎమ్మెల్యే కోనప్ప నివాసానికి వెళ్లి కోనప్ప సతీమణి కోనేరు రమాదేవిని కలిశారు. ఈ సందర్భంగా మిఠాయిలు తిన్పించి శుభాకాంక్షలు తెలిపారు. చైర్‌పర్సన్‌గా, వైస్‌చైర్మన్‌గా తమ ఎంపికకు మద్దతు పలికిన మాజీ ఎమ్మెల్యే కోనప్ప, జడ్పీ ఇన్‌చార్జీ చైర్మన్ కోనేరు కృష్ణారావు, కౌన్సిలర్లందరికీ, బీఆర్ ఎస్ పార్టీ నాయకులందరికీ షాహీన్‌సుల్తానా, రాజేందర్ కృతజ్ఞతలు తెలిపారు.


మాజీ ఎమ్మెల్యే కోనప్ప నివాసంలో చైర్‌పర్సన్, వైస్ చైర్మన్

మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి


మాట్లాడుతున్న కొండ దేవయ్య పటేల్

ఆసిఫాబాద్‌రూరల్, మార్చి 4: మున్నూరు కాపు సంఘం ఫైనాన్స్ కార్పొరేషన్‌ని ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని కులాల కంటే మున్నూరు కాపులు అధిక సంఖ్యలో ఉన్నారని అన్నారు. వీరు అన్నిరంగాల్లో చాలా వెనకబడిఉన్నారన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రూ.5000 కోట్లతో ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘంనాయకులు వెంకన్న, సురేష్, సతీష్, వెంకన్న, శంకరమ్మ, గణపతి, సదాశివ, జక్కయ్య, వెంకన్న, గోపాల్ పాల్గొన్నారు.

మనస్తాపంతో ఒకరి ఆత్మహత్య

కెరమెరి, మార్చి 4: భార్య పుట్టింటికి వెళ్లిందన్న మన స్థాపంతో ఓ వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామస్థులు, ఎస్సై విజయ్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మడావి ఆనంద్‌రావు(30)కి జోడేఘాట్ గ్రామానికి చెందిన జ్యోతికతో పదేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఒక బాబు ఉన్నాడు. కొన్నేళ్లుగా ఆనంద్‌రావు మద్యానికి బానిసై భార్యతో తరుచూ గొడవపడుతున్నాడు. ఈ క్రమంలో భార్య రెండు నెలల క్రితం పుట్టింటికి వెళ్లింది. తిరిగి రాలేదు. దీంతో మనస్థాపం చెందిన ఆనంద్‌రావు సోమవారం ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.. మృతుడి సోదరుడు రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారానికి కృషిచేయాలి



మాట్లాడుతున్న జయరాజ్

ఆసిఫాబాద్ రూరల్, మార్చి 4: జాతీయ లోక్ అదాలత్‌లో అధిక సంఖ్యలో కేసులు పరిష్కారమయ్యే విధంగా కృషి చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె యువరాజ్ అన్నారు. ఈనెల16న జరుగనున్న జాతీయ లోక్‌అదాలత్ కార్యక్రమంపై సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లాన్యాయస్థాన భవన ముదాయంలో జిల్లా జూనియర్ న్యాయమూర్తి అనంతలక్ష్మితో కలిసి పోలీసు, అగ్నిమాపకశాఖ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జాతీయలోక్ అదాలత్‌లో రాజీమార్గం ద్వారా అధికసంఖ్యలో కేసులు పరిష్కారం అయ్యేవిధంగా కృషిచేయాలన్నారు. కేసుల పరిష్కారంలో రాజీమార్గమే రాజమార్గమని అన్నారు. కార్యక్రమంలో ఎస్‌డీవో పి సదయ్య, జైనూరు, వాంకిడి, రెబ్బెన సీఐలు అంజయ్య, శ్రీనివాస్, చిట్టిబాబు, అగ్నిమాపక అధికారి కె రవీందర్, పాల్గొన్నారు.

ప్రజాపాలన సేవ కేంద్రాలు ప్రారంభం

బెజ్జూరు/దహెగాం/చింతలమానేపల్లి/పెంచికలపేట/తిర్యాణి/వాంకిడి/కెరమెరి, మార్చి 4: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని మండలాల్లోని ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజప్రతినిధులు సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు అనివార్యకారణాలతో ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోలేక పోయిన వారు ప్రజాపాలన సేవ కేంద్రం వద్ద దరఖాస్తు చేసుకోవాలని కోరారు.



సింగరేణి అధికారులకు సన్మానం


అధికారులను సన్మానిస్తున్న నాయకులు

శ్రీరాంపూర్, మార్చి 4: సింగరేణి అధికారులను సీఐటీయూ యూనియన్, ఓసీపీ మేనేజర్ సుధీర్ ఆధ్వర్యంలో సోమవారం సన్మానించారు. శ్రీరాంపూర్ ఓసీపీ పీవోగా పనిచేసి బదిలీపై శ్రీరాంపూర్ ఎస్‌వోటు జీఎంగా వెళ్లిన కె శ్రీనివాస్‌ను ఓసీపీ ఆవరణలో సన్మానించారు. వారు సంస్థకు చేస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఓసీపీ పిట్‌కార్యదర్శి సీతాలి బానేష్, జగన్ మోహనరెడ్డి, ఎం వరదామయ్య, కె ఓదెలు, ఏఐటీయూసీ బ్రాంచ్‌కార్యదర్శి ఎస్‌ బాజీసైదా, ప్రాజెక్ట్ ఇంజనీర్ చంద్రశేఖర్, పిట్ కార్యదర్శి మోతె లచ్చన్న, రక్షణాధికారి శ్రీనివాస్, అధికారుల సంఘం గని ప్రతినిధి కమ్రుద్దీన్ పాల్గొన్నారు.

సింగరేణిలో ఉద్యోగం లభించడం అదృష్టం

మందమర్రి టౌన్, మార్చి 4: ఏ సంస్థలో లేని విధంగా సింగరేణిలో మంచి వేతనాలు ఉన్నాయని, కష్టపడి పనిచేసి విద్యార్హతలు ఉంటే డైరెక్టర్ స్థాయికి చేరుకోవచ్చని జీఎం మనోహర్ అన్నారు. శనివారం ఎంవీటీసీ కార్యాలయంలో నూతనంగా ఉద్యోగంలో చేరబోయే 40మంది జూనియర్ అసిస్టెంట్లు ఉద్యోగులకు సంబంధించి వృత్తిశిక్షణ క్లాసులకు ఆయన హాజరై మాట్లాడారు. సంస్థలో చేరబోయే వీరందరికీ ఐదురోజుల పాటు క్లాసులు నిర్వహిస్తున్నామన్నారు. ట్రైనింగ్ క్లాసుల్లో ఎలాంటి సందేహాలు ఉన్నా వాటిని నివృత్తి చేసుకోవాలన్నారు. సింగరేణి సంస్థను ఇతర సంస్థలకు ఆదర్శంగా నిలిపే బాధ్యత నూతన ఉద్యోగులపై ఉందన్నారు. కార్యక్రమంలో ఎస్‌వోటూ జీఎం రాజేశ్వర్‌రెడ్డి, ఎంవీటీసీ మేనేజర్ శంకర్, అసిస్టెంట్ ట్రైనింగ్ మేనేజర్ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

శిక్షణను సద్వినియోగం చేసుకోండి

స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో శిక్షణను సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని మందమర్రి జీఎం మనోహర్ తెలిపారు. సోమవారం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో గ్యాస్ ఆర్క్ వెల్డింగ్ కోర్సుల ప్రారంభోత్సవానికి ఆయన హాజరై మాట్లాడారు. షార్ట్ టర్మ్ కోచింగ్‌కు పెద్దఎత్తున యువత ఆసక్తి చూపుతున్నారని అన్నారు. నిరుద్యోగ యువతకు లబ్ది చేకూరే దిశగా ఓ సామాజిక బాధ్యతగా సింగరేణి యాజమాన్యం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎస్‌వోటూ జీఎం రాజేశ్వర్‌రెడ్డి, ఐసీడీఎస్ జాయింట్ డైరెక్టర్ విద్యానంద్, ఆర్‌డీఎస్‌డీ వీకే చందల్ ప్రమోద్, తదితరులు పాల్గొన్నారు.

కార్మిక సమస్యలు పరిష్కరించండి: ఐఎన్‌టీయూసీ

శ్రీరాంపూర్, మార్చి 4: కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఐఎన్‌టీయూసీ నాయకులు పేర్కొన్నారు. సోమవారం ఆర్కే6 గనిని సందర్శించి సమస్యలు తెలుసుకున్నారు. కార్మికులను షిఫ్ట్ చేంజ్ చేయడం, అప్రెంటిష్ కార్మికులను జనరల్ షిఫ్ట్‌లో కాకుండా అన్ని షిఫ్ట్‌ల్లో వేయడం గురించి తెలుసుకున్నారు. ఈ విషయం గురించి మేనేజర్ తిరుపతిని కలిసి వివరించారు. మళ్లీ ఇలాంటి సమస్య తలెత్తకుండా చూస్తానని ఆయన వారికి హామీ ఇచ్చారు. అనంతరం ఏరియా ఉపాధ్యక్షుడు జె.శంకర్ రావు మాట్లాడుతూ కార్మికులకు తాగునీటి వసతి కల్పించాలని, శ్మశానవాటికలు ఏర్పాటు చేయాలని, నూతన గనులు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పించాలని ఆయన యాజమాన్యాన్ని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు గరిగెస్వామి, కలవేనశ్యామ్, శ్రీనివాస్, కుమారస్వామి, విజయపాల్ రెడ్డి, భీమ్ రవి, తదితరులు పాల్గొన్నారు..

అదనపు షెల్టర్‌లు ఏర్పాటు చేయాలి

మందమర్రిటౌన్, మార్చి 4: ఓపెన్‌కాస్టుల్లో కార్మికులు ఎండ తీవ్రత నుంచి రక్షణ పొందేందుకు అదనపు షెల్టర్లు ఏర్పాటు చేయాలని గుర్తింపు సంఘం బ్రాంచి కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ అన్నారు. సోమవారం కేకే ఓసీపీలో ఏర్పాటుచేసిన గేట్‌మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. మస్టర్ పడినప్పటి నుంచి విధులు ముగించుకునే వరకు ఎండలోనే పనిచేస్తున్నందున మజ్జిగను సరఫరా చేయాలని, మంచినీటిరంజన్‌లను ఏర్పాటు చేయాలన్నారు. మహిళాకార్మికులకు తగినసౌకర్యాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో మర్రికుమారస్వామి, రాజేష్‌యాదవ్, గోమాస తిరుపతి తదితరులుపాల్గొన్నారు.

మహిళలకు ఆటలపోటీలు

శ్రీరాంపూర్, మార్చి 4: మహిళాదినోత్సవం సందర్భంగా నస్పూర్‌కాలనీలోని మనోరంజన్ సముదాయంలో మహిళలకు సోమవారం ఆటలపోటీలు నిర్వహించారు. బాంబ్ బ్లాస్ట్, టగ్‌ఆఫ్‌వార్, త్రోబాల్ పోటీలను డిప్యూటీ పర్సనల్ మేనేజర్ దేవేందర్‌రెడ్డి ప్రారంభించారు. మహిళలు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ సూపర్‌వైజర్ అవోక్, కోఆర్డినేటర్ సురేష్, సేవా కార్యదర్శి కొట్టె జ్యోతి, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

దుర్గాదేవి ఆలయంలో అన్నదానం

రామకృష్ణాపూర్, మార్చి 4: రామకృష్ణాపూర్ మైన్స్ రెస్క్యూ స్టేషన్ ఆవరణలో దుర్గాదేవి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా రెండు రోజులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం చివరి రోజు జీఎం మనోహర్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్‌వోటూ జీఎం రాజేశ్వర్‌రెడ్డి దంపతులు, రెస్క్యూస్టేషన్ ఇంచార్జి రాంమోహన్ దంపతులు, అధికారులు, కార్మిక కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.